
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సిద్దిపేట

20

బుధవారం 16 ఆగస్టు 2017





రాష్ట్రాభివృద్ధిలో జిల్లా ఆదర్శం

సిద్దిపేటలో వైభవంగా స్వాతంత్ర్య వేడుకలు

- స్వరాష్ట్రంతోనే అభివృద్ధి పరుగులు
- సంక్షేమ పథకాలను ప్రశంసిస్తున్నారు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేడుకలకు రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను వివరించారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రానికే సిద్దిపేట ఆదర్శంగా నిలిచిందన్నారు.

జెండా ఆవిష్కరణ అనంతరం గౌరవ వందనం చేస్తున్న హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామారెడ్డి, ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్

5



త్రివర్ణ పతాకం దుస్తులు ధరించి ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

పాడుదమా.. స్వేచ్ఛాగీతం
ఎగరేయుదమా జాతీయపతాకం



గాడిచెర్లపల్లిలో పొలాల వద్ద జాతీయ జెండాలతో పరుగెత్తుతున్న బాలికలు

సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల ఖిల్లా

- వందశాతం ఉచితంగా నాణ్యమైన చేప విత్తనం
- 75 శాతం సబ్సిడీతో గంగపుత్రులకు పరికరాలు
- రూ.2 కోట్లతో హోల్‌సేల్, 50 లక్షలతో రిటైల్ షిప్ మార్కెట్ల నిర్మాణం : మంత్రి హరీశ్‌రావు

4

దొరలదే.. ఇసుక మాఫియా!

- రాష్ట్రంలో కొనసాగుతున్నది గడీల పాలన
- బలవంతపు భూ సేకరణను సహించం
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి
- ముఖ్యమంత్రి కేసీఆర్ ముక్కును నేలకు రాయక తప్పదు
- హిట్లర్ లాంటి నియంతలను చూశాం.. కేసీఆర్ ఓ లెక్కా
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

4



వేములఘాట్ దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం, వంటేరు ప్రతాప్‌రెడ్డి



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ఎంపీ కవిత, తదితరులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్

జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చుతా

- వివిధ పనుల కోసం వచ్చే వారికి రూ.5 కే భోజనం అందిస్తాం
- రెండురోజుల్లో డయాలసిస్ కేంద్రం
- మంత్రి హరీశ్‌రావు

సిద్ది పేట కల్చరల్: పేదలకు కార్పొరేట్ స్థాయిని మించి మెరుగైన వైద్యం అందించి సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మారుస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ఎన్జీవో భవన్‌లో ఇటీవల పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ, సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మార్పు కనబడుతున్నదని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయనన్నారు. నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 500లకు పైగా రెసిడెన్షియల్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి టీసీలు తీసుకొని ఆ రెసిడెన్షియల్‌లలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారన్నారు. అడ్మిషన్లు ఎక్కువ కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో 'నో అడ్మిషన్' బోర్డును కూడా ఏర్పాటు చేస్తున్నారన్నారు. రెసిడెన్షియల్‌లలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడమే దీనికి కారణమన్నారు. కాగా, జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు 'హరే రామ హరే కృష్ణ' ట్రస్టు సహకారంతో రూ.5 కే భోజనం అందిస్తామన్నారు.

సిద్దిపేటలో మెడికల్ కళాశాల ఏర్పడనుండటంతో కొందరు నాయకులు దొంగ దీక్షలు చేస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. ప్రభుత్వంలో ఉండి ఏమీ సాధించలేనివారు నేడు దీక్షలతో రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వైద్యంలో మెరుగైన వైద్యం అందించేందుకు రెండు రోజుల్లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తద్వారా కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్‌కు వెళ్లి ఖర్చులపాలు కాకుండా సిద్దిపేటలోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకోవచ్చన్నారు. సిద్దిపేట జిల్లా ఆస్పత్రిని 300 పడకలకు పైగా ఏర్పాటుచేసి, ఎల్లప్పుడు 25 మంది వైద్యులు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. రోడ్లపై నాటిన మొక్కలను సంరక్షించేందుకు ఎన్జీవోలు ఒక రోడ్డును దత్తత తీసుకోవాలని కోరారు. గ్రీన్, క్లీన్ పట్టణంగా మార్చేందుకు సహకరించాలన్నారు. ఎన్జీవో భవన నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎన్జీవో భవన్ నూతన కార్యవర్గంచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, ఎన్జీవో భవన్ నాయకులు పరమేశ్వర్, అంజయ్య, శ్రీనివాస్, రాజేశం, శ్రీహరి, జాకీర్‌హుసేన్, జగన్నాథం, యాదగిరి, విక్రం, సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సాయిరాం, శేషు పాల్గొన్నారు.




విద్యార్థులకు ప్రశంసాపత్రాలనందజేస్తున్న మంత్రి, సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

ఆరవై ఏళ్లల్లో చేయని అభివృద్ధి చేశాం

సిద్ది పేట రూరల్: ఆరవై ఏళ్లలో జరగని అభివృద్ధిని మూడేళ్లలోనే చేసి చూపించామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లా రాష్ట్రానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. సీఎం కేసీఆర్, కేవీ రమణాచారి లాంటి గొప్ప వ్యక్తులను అందించిన కళాశాలగా గుర్తింపు ఉందన్నారు. కాగా, రూ.2కోట్లతో విద్యా సంస్థల్లో వసతులు కల్పించమన్నారు. అనంతరం కోమటి చెరువు వద్ద చేపల పెంపకంపై మత్స్య శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. 70శాతం సబ్సిడీపై చేపలను, వాటికి కావాల్సిన ఎరువులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రూ.2కోట్లతో సిద్దిపేటలో చేపల హోల్ సెల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

సిద్దిపేటకు ఐఎస్‌వో గుర్తింపు స్వీకరణ



హరీశ్‌రావు, ఐఎస్‌వో ప్రతినిధులనుంచి సర్టిఫికేట్‌ను స్వీకరిస్తున్న మునిసిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు

సిద్ది పేట మునిసిపాలిటీ: సిద్దిపేట పురపాలక సంఘానికి వచ్చిన ఐఎస్‌వో గుర్తింపు పత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదానం చేశారు. మంత్రి హరీశ్‌రావు, ఐఎస్‌వో ప్రతినిధి శివయ్య పురపాలక సంఘం కమిషనర్, పాలక వర్గానికి గుర్తింపు పత్రాన్ని అందజేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్ది పేట కల్చరల్: సిద్దిపేట పట్టణ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్‌తో కలిసి వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని మెదక్ రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మెదక్ రోడ్డులో రోడ్ల విస్తరణ, డివైడర్ల నడుమ చెట్ల పెంపకం, డివైడర్లపై ప్రస్తుతమున్న డ్రిప్ ఇరిగేషన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించి పనుల వివరాలు తెలుసుకున్నారు. డివైడర్‌పై పూల మొక్కలు నాటుతూ పట్టణానికి వన్నె తెస్తున్న దృష్ట్యా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామలక్ష్మికి మంత్రి సూచించారు. ఇప్పటికే హైదరాబాద్ రోడ్డు డివైడర్లపై 8 కి.మీ. వరకు డ్రిప్ పనులు పూర్తయ్యాయని, మరో 4 కి.మీ. మేర పనులు కొనసాగుతున్నాయని ఉద్యానవన శాఖ, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రికి తెలిపారు. జిల్లాలో స్ప్రింక్లర్ల పంపిణీ, డ్రిప్ ఇరిగేషన్ పనితీరుపై ఇంకా ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని ఉద్యానవన రామలక్ష్మికి సూచించారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం

- వ్యవసాయ పరిశోధన కేంద్రానికి కృషి
- మంత్రి హరీశ్‌రావు

సిద్ది పేట టౌన్: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను టీఆర్ఎస్ ప్రభుత్వం బలోపేతం చేసిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆలుమ్ని సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ, అధ్యాపకుల సంఖ్య ఎక్కువగా ఉండేదన్నారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక వసతులన్నింటినీ కల్పించామన్నారు. ప్రజల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యార్థులు వలసబాట పట్టారన్నారు. గత ప్రభుత్వాలు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, చేర్యాల ప్రభుత్వ కళాశాలల రూపురేఖలను మార్చామన్నారు. రాష్ట్రంలో 520 బీసీ, ఎస్సీ, మైనార్టీల గురుకుల పాఠశాలలను స్థాపించామన్నారు. సిద్దిపేటను విద్యాక్షేత్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాలకు ఈ నెల 30న నాక్ ప్రతినిధులు వస్తున్నందున కళాశాలకు చెందిన ప్రతి పూర్వ విద్యార్థి సమావేశంలో పాల్గొనాలని కోరారు. 1956లో రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డిల కృషి ఫలితంగా సిద్దిపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటయిందన్నారు. సీఎం కేసీఆర్, ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారిలాంటి గొప్ప వ్యక్తులను అందించిన చరిత్ర ఈ కళాశాలకు ఉందని చెప్పారు. ఎంతో మంది విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, మేధావులను అందించిన గొప్ప కళాశాలయని కొనియాడారు. గతంలో బీ నుంచి ఏ గ్రేడ్‌లోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఏ ప్లస్‌ప్లస్‌గా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే సిద్దిపేటకు పీజీ కళాశాలను తీసుకువచ్చామని గుర్తుచేశారు. కొత్తగా రాష్ట్రంలోనే ఫిషరీస్ పీజీ కోర్సునుతీసుకువచ్చామని చెప్పారు.




సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు, సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులు

ఏ ప్రభుత్వం చేయని పనిని చేసి చూపించాం

సిద్దిపేటకు ఇప్పటికే నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలను తీసుకువచ్చామని మంత్రి అన్నారు. మొక్కజొన్న పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. 2000 మంది అగ్రికల్చర్ విస్తరణాధికారులను నియమించామన్నారు. ప్రతి 5000 ఎకరాలకు ఒక వ్యవసాయ అధికారి ఉంటారని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఈ పనిని చేయలేదన్నారు. ప్రతి పాఠశాలలో డ్యూయల్ డెస్కులు, డిజిటల్ క్లాస్‌రూంలు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను కల్పించామన్నారు. స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో సీట్లు నిండి, నోఅడ్మిషన్ బోర్డు పెట్టే సందర్భం వచ్చిందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దామన్నారు. విద్యామండలి సభ్యులు జి. పాపయ్య మాట్లాడుతూ, నాక్‌తో ఈ నెల 30న జరిగే సమావేశంలో పూర్వ విద్యార్థులు సముచిత పాత్ర పోషించాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ కళాశాలకు ఏ ప్లస్ ప్లస్ రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అయోధ్యరెడ్డి మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఏ రూపంలో సహాయం చేసినా ఆహ్వానిస్తామన్నారు.

ఉద్యోగాల్లో ఫిషరీస్ అభ్యర్థులకు అవకాశమివ్వాలి

సిద్దిపేట, కామారెడ్డి డిగ్రీ కళాశాలల్లో ఫిషరీస్ సబ్జెక్టులో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకే ఫిషరీస్ ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యానివ్వాలని కళాశాలకు చెందిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ (పీహెచ్‌డీ) అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కళాశాల పూర్వ విద్యార్థి జగదీశ్వర చారి మంత్రిని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో సిద్దిపేట ఫిషరీస్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో మాత్రమే పీఎఫ్‌ఎస్సీ కళాశాలలున్నాయన్నారు. సిద్దిపేట విద్యార్థులకు న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలసాయిరాం, మోహన్‌లాల్, అధ్యాపకులు వీరేశం, చెప్పాల హరినాథశర్మ పాల్గొన్నారు.

క్రీడా స్థలం కోసం పంద్రాగస్టుకు దూరం



సమావేశాన్ని బహిష్కరించి వెళ్తున్న విద్యార్థులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) ఉన్నత పాఠశాలకు క్రీడా స్థలం కేటాయించాలని కోరుతూ పంద్రాగస్టు వేడుకల సమావేశాన్ని విద్యార్థులు, గ్రామస్థులు బహిష్కరించారు. మంగళవారం పాఠశాలలో స్వాతంత్ర్యవేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కొందరు గ్రామస్థులు పేర్కొనడంతో విద్యార్థులు ఇంటికి వెల్లిపోయారు. ఏటా 15 ఆగస్టు సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించేవారు. ఈసారి పాఠశాలలో మిషన్ భగీరథ కోసం ట్యాంకు నిర్మాణ పనులు జరుగుతుండంతో స్థలం లేక క్రీడలు నిర్వహించలేదని హెచ్‌ఎమ్ అన్నారు.

రాత్రిదాకా ఎగిరిన జెండా

దుబ్బాక: దుబ్బాక ఆర్‌ఆండ్‌బీ రహదారులు, భవనాలశాఖ ఉపకార్యనిర్వహణ ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట నిబంధనకు వ్యతిరేకంగా మంగళవారం రాత్రివరకూ జాతీయ జెండా ఎగరడం కలకలం సృష్టించింది.

మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం

• మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, తిలకం దిద్దుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

గజ్వేల్ అర్బన్: మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దామని మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ మండలం కోమటిబండ మధిర గ్రామమైన రంగంపేటలో మంగళవారం ఆయన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, కిచెన్‌షెడ్‌ను ప్రారంభించారు. గాంధీ చూపిన శాంతిమార్గంలో నడిచే తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేద్దామన్నారు. గాంధీజీ ఆశయసాధనకు యువత నడుం కట్టాలన్నారు. ఆయన వెంట చైర్మన్ ఆఫ్ తెలంగాణ ఫుడ్స్ ఎలక్షన్ రెడ్డి, సర్పంచ్ లహరి దుర్గారెడ్డి, ఎంపీపీ చిన్నమల్లయ్య, జీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, బెండ మధు, రవీందర్, దయాకర్‌రెడ్డి, మండలాధ్యక్షులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, నర్సింగ్, నాగులు, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

తెలంగాణ అభివృద్ధి నిరోధకుడు 'తమ్మినేని'

• రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మడుపు భూంరెడ్డి

గజ్వేల్ అర్బన్: రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడిగా తమ్మినేని వీరభద్రం వ్యవహరిస్తున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి ఆరోపించారు. గజ్వేల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీపీఎం అడుగడుగునా అడ్డుతగులుతోందన్నారు. ప్రజలను రెచ్చగొడుతూ ఆ కార్యక్రమాలపై కేసులు వేయిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉనికి కోసం సీపీఎం పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావన్నారు. ఇప్పటికే ఉన్న ఒక్క సీటును కూడా కోల్పోవడం ఖాయమన్నారు. ఇకనైనా సీపీఎం నాయకులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట జీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, నాయకులు పాండుగౌడ్, రవీందర్‌రావు, నారాయణరెడ్డి, దేవేందర్, మధు, రాజిరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు

• డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్: బంగారు తెలంగాణ సాధిస్తామని గొప్పలు చెబుతున్న టీఆర్ఎస్ పార్టీ మాట్లేడే గొంతును నొక్కుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. జాతీయ కాంగ్రెస్ పార్టీని మంత్రి హరీశ్‌రావు మాఫియాకు కేరాఫ్ అడ్రస్ అని హేళనగా మాట్లాడడం శోచనీయమన్నారు. భూ కబ్జాదారులను, రైతులకు డబ్బు ఎగ్గొట్టిన వారిని పార్టీలో చేర్చుకున్న టీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మంత్రి హోదాకు తగదన్నారు. ప్రాజెక్టులు కట్టడం చేతకాక కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కోదండరాం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అడుగడుగునా అరెస్టులు చేయడమేనా మీ బంగారు తెలంగాణ లక్ష్యమని ఎద్దేవా చేశారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట్, నాయకులు కోమటి సత్యనారాయణ, ఎండీ హసన్, వాల నవీన్, అక్కు శ్రీనివాస్, సంగ కుమార్, పి సంపత్, గడిపె సింగరి, హరిబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగమూర్తి

సిద్దిపేట జిల్లా.. రిజర్వాయర్ల ఖిల్లా

• రిజర్వాయర్ల ఏర్పాటుతో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంగా జిల్లా
• వంద శాతం ఉచితంగా నాణ్యమైన చేప విత్తనం
• 75 శాతం సబ్సిడీతో గంగపుత్రులకు పరికరాలు
• రూ.2 కోట్లతో హోల్‌సేల్, రూ.50 లక్షలతో రిటైల్ మార్కెట్ల నిర్మాణం
• మత్స్యకారుల అవగాహన సదస్సులో మంత్రి హరీశ్‌రావు





సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఫుట్‌బాల్ క్రీడలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన మంత్రి

సిద్దిపేట మునిసిపాలిటీ: జిల్లాలో నిర్మాణంలో ఉన్న అంతగిరి పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ తదితర రిజర్వాయర్ల వల్ల సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల ఖిల్లాగా మారనుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేటలోని కోమటి చెరువు వద్ద జరిగిన జిల్లా మత్స్యకారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఏడాది వరకు తప్పనిసరిగా జిల్లాకు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా మత్స్యకారులకు పూర్తి న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్ పథకాలను రూపొందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటలు మొదలగు వాటిలో వాటి పరిణామం, సామర్థ్యాన్ని బట్టి చేప విత్తనం వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు మత్స్యశాఖ ఉనికి తెలిసేది కాదని, అలాంటిది నేడు దాదాపు వెయ్యి కోట్లతో దానిని ఒక ప్రధాన శాఖగా మార్చామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మత్స్య పరిశ్రమతో వేలాది మందికి ఉపాధితో పాటు ఆ కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందుతాయన్నారు. స్థానికంగా ఉత్పత్తి, మార్కెట్‌పై దృష్టిసారించి ఎక్కువైన దానిని బయట మార్కెట్‌కు పంపేలా ఉండాలన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కలిపి 74 కోట్లు, జిల్లా వ్యాప్తంగా 2.80 కోట్ల చేప విత్తనాన్ని వంద శాతం ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. గంగపుత్రులకు నిత్యం వారి వృత్తిలో అవసరమైన పాండీ, వలలు, బుట్టలను, గ్రామాల్లో తిరిగి అమ్ముకునేందుకు మోపెడ్లు, చేపల తరలింపునకు ఫోర్ వీలర్ ఆటోలను మత్స్యశాఖ తరపున 75శాతం సబ్సిడీతో అందిస్తామని మంత్రి తెలిపారు. ఎవరైనా మత్స్యకారుడు అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.6 లక్షలకు పెంచామన్నారు. రెండు కోట్ల రూపాయలతో ఫిషరీస్ హోల్‌సేల్ మార్కెట్‌ను, రూ.50 లక్షలతో రిటైల్ మార్కెట్‌ను నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. మహిళా మత్స్య సహకార సంఘాలకు ఇచ్చే నిధులను రూ.75 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచామని, మహబూబ్‌నగర్, కరీంనగర్‌లో రెండు ఫిషరీస్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పద్మాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య, ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గున్నాల నర్సింలు, టీఆర్ఎస్ నాయకులు తుపాకుల బాల్‌రంగం, కార్యకర్తలు, జిల్లావ్యాప్త మత్స్యకార సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో వారం రోజులుగా నిర్వహించిన ఫుట్‌బాల్ క్రీడల్లో విజేతలకు మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంత్రి హరీశ్‌రావు బహుమతులందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్లు, ఏసీపీ నర్సింహారెడ్డి, ఫుట్‌బాల్ నిర్వాహకులు ఖాజా మొహినుద్దీన్, ఆరీఫ్, సుధాకర్‌రెడ్డి, అక్బర్, లారెన్స్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

దొరలదే.. ఇసుక మాఫియా!

• రాష్ట్రంలో కొనసాగుతున్నది గడీల పాలన
• బలవంతపు భూ సేకరణను సహించం
• తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి
• ముఖ్యమంత్రి కేసీఆర్ ముక్కును నేలకు రాయక తప్పదు
• హిట్లర్ లాంటి నియంతలను చూశాం.. కేసీఆర్ ఓ లెక్కా!
• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





వేములఘాట్ దీక్షలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, తమ్మినేని వీరభద్రం

తొగుట: తెలంగాణలో ఇసుక మాఫియాను నడిపిస్తున్నది దొరలేనని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. తొగుట మండలం వేములఘాట్ గ్రామంలో మల్లన్నసాగర్‌కు వ్యతిరేకంగా ఆ గ్రామస్థులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 437వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు వంటేరు ప్రతాప్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు సంఘీభావం ప్రకటించారు. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో అక్కడి వాగులో నుంచి రోజూ వందల లారీల ఇసుకను హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నది సంపత్‌రావు, హన్మంతరావు, మురళీధర్‌రావు, రాజయ్య దొరలేనని ఆరోపించారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న రైతులపై లారీలు ఝళిపించి, అక్రమ కేసులు బనాయించి, వారిని జైలుకు పంపిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ వస్తే దర్జాలు ఉండవని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ నేడు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. ప్రజావ్యతిరేకతను, ప్రజలకు, పక్క రాష్ట్రాలకు, ఢిల్లీకి తెలియకుండా గొప్పగా మేనేజ్ చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దొర కాబట్టి, గడీల పుట్టిండు కాబట్టి గడీల హుకుంను ప్రగతి భవన్‌లో కూర్చుని తెలంగాణ ప్రజలపై అమలు చేస్తున్నారన్నారు. గడీల పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాసంఘాలు, మేధావులు, అన్ని పార్టీల నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రాజెక్టుల పేరుతో భూసేకరణ కోసం రైతులను పక్కనబెట్టి ప్రాంతానికొక రకంగా భూములకు విలువలు కట్టడం హేయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రాజెక్టులు కట్టాలని లేదని, ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కమీషన్లు దండుకోవడానికి రూ.2లక్షల కోట్లు ఖర్చుచేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో 2019 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ కొత్త డ్రామాలకు తెర తీస్తున్నారన్నారు. వేములఘాట్ రైతులకు అండగా ఉంటూ ఎంతటి త్యాగాలకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తప్పుచేసిన సీఎం కేసీఆర్ దిగివచ్చి నేలకు ముక్కురాయక తప్పదన్నారు. హిట్లర్‌లాంటి నియంతలను చూశాం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ లెక్కా అన్నారు. చేతకాని అసమర్థ నాయకులకే కోపాలు ఎక్కువగా వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. డబ్బును కోర్టులో డిపాజిట్ చేసైనా భూమిని స్వాధీనం చేసుకుని ప్రాజెక్ట్ కట్టితీరుతామనడం బెదిరింపులేనన్నారు. సంతకం పెట్టనంత కాలం మీ భూములను ఎవ్వరూ లాక్కోలేరని రైతులకు ధీమా కల్పించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వేములఘాట్ రైతులు దేశానికి దిక్సూచి అని కొనియాడారు. ధైర్యంగా ఉండండి తలపులింకా మూసుకుపోలేదని, మీపోరాటానికి సంపూర్ణ మద్దతిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు యాదవరెడ్డి, జయరాజ్, భాస్కర్, రేవంత్‌కుమార్, వెంకట్ ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే నేరమా?

గజ్వేల్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడమే నేరమా అని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. గజ్వేల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోదండరాంను అకారణంగా అరెస్టు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలపాత్ర పోషించిన కోదండరాంకే ఈ పరిస్థితి ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. వేములఘాట్ రైతులకు కమ్యూనిస్టు భూతం పట్టిందని సీఎం అనడం ఏమిటని? చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కమ్యూనిస్టులు చేస్తున్న నేరమా అని వీరభద్రం ప్రశ్నించారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్, జిల్లా నాయకులు జంగం నాగరాజు, జయరాజు, గోపాలస్వామి, రేవంత్‌కుమార్, ఎల్లయ్య, రాజు, అరవింద్, యాదగిరి తదితరులున్నారు.

రాష్ట్రాభివృద్ధిలో జిల్లా ఆదర్శం

- స్వరాష్ట్రంతోనే అభివృద్ధి పరుగులు
- సంక్షేమ పథకాలను ప్రశంసిస్తున్నారు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు
- నూతన జిల్లాలో ఘనంగా

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


పోలీసుల గౌరవం వందనం స్వీకరిస్తున్న మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేట రూరల్ : తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాతనే అభివృద్ధిలో పరుగులు పెడుతోందని, అభివృద్ధిలో సిద్దిపేట జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత నూతన జిల్లాల ఏర్పాటయ్యాక సిద్దిపేట నూతన జిల్లాలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రం సాధించుకోవడంతో పాటు సిద్దిపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనే స్థానికుల డిమాండ్‌ను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లో జరిగిన అభివృద్ధి పనులను మంత్రి వివరించారు.

మిషన్ కాకతీయ

వ్యవసాయ రంగాన్ని సుసంపన్నం చేసేందుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పూడికతీత, పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 5256 చెరువులున్నాయి. మొదటి దశలో రూ. 172.274 కోట్లు, రెండో దశలో రూ.170.50 కోట్లు ఖర్చు చేసి 681 చెరువులకు మరమ్మతులు చేశామన్నారు. మూడో దశలో 130.80కోట్లు 339 చెరువులకు నిధులు మంజూరు చేసినట్టు ఆయన వివరించారు.

మిషన్ భగీరథ

ప్రతి ఇంటికీ శాశ్వత ప్రాతిపదికన నల్లాద్వారా సురక్షితమైన తాగునీరును అందించడానికి ప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని 773 నివాసాలకు రూ.131కోట్ల అంచనా వ్యయంతో 485 ట్యాంకులు, 3400 కిలోమీటర్ల పైప్‌లైన్, లక్షా 75 వేల 909 నల్లా కనెక్షన్లు మంజూరు చేసినట్టు తెలిపారు. 385 ట్యాంకుల నిర్మాణం పూర్తిచేసి 573 నివాసాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ 2017 నాటికి పనులను పూర్తి చేస్తామన్నారు.

నీటిపారుదల

జిల్లా పరిధిలో అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తవుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్ వరకు సొరంగమార్గం 32.42కు గాను 30 కిలోమీటర్లు పని పూర్తయిందన్నారు. డిసెంబర్ 2017 వరకు మిగిలిన2.24కి.మీ సొరంగ మార్గ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రిజర్వార్ల కింద కాలువల నిర్మాణం 2018 జూన్ వరకు పూర్తిచేస్తామన్నారు.

వ్యవసాయం

రైతులకు పెట్టుబడి సమస్య తలెత్తకుండా 2018-19 ఖరీఫ్ నుంచి రెండు పంటలకు కలిపి ఎకరాకు రూ.8వేల ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. దీంతో జిల్లాలోని రెండు లక్షల 12వేల 70 మంది రైతులకు మేలు చేకూరుతుందని చెప్పారు.

మార్కెటింగ్ శాఖ

జిల్లా ఏర్పడిన తర్వాత లక్షా 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వచేసే విధంగా 29 గోదాంలు రూ.58.50 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. సిద్దిపేట పాతసమీకృత మోడల్ మార్కెట్, రూ.2.50 కోట్లతో రైతుబజారు, చిన్నకోడూర్ మండలం గంగాపూర్‌లో కూరగాయలు పండించే రైతుల కోసం రూ.1.52 కోట్లు, రూ.10 కోట్లతో గజ్వేల్‌లో సమీకృత కూరగాయల మార్కెట్, రూ.4 కోట్లతో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు.

విద్యుత్‌శాఖ

45 సబ్‌స్టేషన్లలో పీటీఆర్ స్థాయి పెంచుటకు 33కేవి లైన్లు నిర్మించడానికి రూ.58 కోట్లు మంజూరుచేసినట్టు మంత్రి హరీశ్‌రావు వివరించారు. రూ. 87కోట్లతో 33/11కె.వి సామర్థ్యం గల 54 సబ్‌స్టేషన్లకు రూ.87 కోట్లు మంజూరు చేయగా అందులో 32 పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. 132/33 కె.వి 5 సబ్‌స్టేషన్లకు గాను రూ.118 కోట్లు మంజూరు చేయగా 4 పూర్తిచేసినట్టు వివరించారు.

వైద్యఆరోగ్య శాఖ

కేసీఆర్ కిట్ ప్రారంభించాక ప్రభుత్వాసుపత్రుల్లో 2130 ప్రసవాలు జరిగయన్నారు. స్థానిక ఎంసీహెచ్‌లో జూలైలో 501 ప్రసవాలు జరిగాయని వివరించారు. జిల్లాకు ప్రభుత్వ వైద్యకళాశాల మంజూరు చేయడంతో పాటూ భవనాల నిర్మాణానికి రూ. 20 కోట్లు మంజూరు చేయగా పనులు కొనసాగుతున్నాయన్నారు.

డబుల్ బెడ్‌రూంలు

జిల్లాలో మొత్తం 12 వేల114 ఇళ్లు మంజూరవ్వగా 4,630 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అందులో 588 పూర్తయ్యాయన్నారు. ఈ పథకంలో రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

పంచాయతీరాజ్ శాఖ

జిల్లాలో తారురోడ్ల నిర్మాణం, మరమ్మతులు, బీటీ రెన్యూవల్స్, వంతెనల నిర్మాణ పనులకు రూ.752 కోట్లు మంజురు చేసినట్టు చెప్పారు. 1825 పనులు పూర్తి చేయగా మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

ఉపాధి హామీ పథకం

జిల్లాలో రూ.33కోట్లు ఖర్చు చేసి సీసీ రోడ్లు నిర్మించి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. 87 శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని వందశాతం బహిరంగ మలవిసర్జనరహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన ఘనత కూడా మన జిల్లాకే దక్కిందన్నారు.

రహదారులు, భవనాల శాఖ

సిద్దిపేటలో రూ.50 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం, 115 కిలోమీటర్ల రహదారుల రెన్యూవల్‌కు రూ.1183 కోట్లు మంజూరు చేయగా 105కి.మీ రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు. 13 హైలెవల్ బ్రిడ్జీలకు రూ.33 కోట్లు మంజూరు చేసి 10 బ్రిడ్జీలు పూర్తి చేసినట్టు వెల్లడించారు.

హరితహారం

జిల్లా వ్యాప్తంగా 2కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 74 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణకు ట్రీగార్డులు, నీరు పోయడం వంటి చర్యలు చేపట్టినట్టు వివరించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కలిపి మొత్తం 34 గురుకుల పాఠశాలల్లో బాలబాలికలు మొత్తం 9924 విద్యార్థులకు విద్య, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

మహిళ , శిశు సంక్షేమ శాఖ

జిల్లా పరిధిలో 5 ఐసీడీఎస్ ప్రాజెక్టులలో 1150 అంగన్ వాడి కేంద్రాల ద్వారా గర్భీనీలకు,బాలింతలకు , ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా పౌష్టికాహరం అందిస్తున్నమన్నారు. రూ. 17.73 కోట్లతో 355 అంగన్‌వాడి భవనాలను నిర్మిస్తున్నామన్నారు.

మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వేలైన్

జిల్లాలో రవాణా సౌకర్యం మెరుగుపడటం కోసం మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వేలైన్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 70 గ్రామాలను కలుపుతూ రాజన్న సిరిసిల్లా జిల్లాకు చేరుతుందన్నారు.

పరిశ్రమల, ఉద్యాన, మత్స్యశాఖ, గొర్రెల పంపిణీ,

68 పరిశ్రమలకు 157 అనుమతులు ఇవ్వడం జరిగిందని, 32 పరిశ్రమలల్లో రూ.170 కోట్లా 79 లక్షల పెట్టుబడితో 846 మందికి ఉపాధి కల్పించమన్నారు. జిల్లాలో సూక్ష్మసాగుకు 1706 డ్రిప్, 569 యూనిట్ల స్ప్రింక్లర్లు అందించినట్టు వెల్లడించారు. 239 చెరువులకు గానురెండు కోట్లా 88 లక్షల చేప పిల్లల పంపిణికి రంగం సిద్ధం చేశామని మంత్రి హరీశ్ పేర్కొన్నారు. 412 గొర్రెల పెంపకం సోసైటీలకుగాను 390 సోసైటీల్లోని ఒక్కొక్క యూనిట్ 6 చొప్పున 2880 గొర్రెలను పంపిణీ చేసినట్టు తెలిపారు.

పోలీసు శాఖ

సిద్దిపేటలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చేర్యలు చేపట్టినట్లు తెలిపారు.కోమటి చెరువువద్ద నిరంతర నిఘాకు లేక్ పోలీస్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు.

గజ్వేల్ అభివృద్ధి

రూ.42కోట్లతో గజ్వేల్ నియోజకవర్గంలో ఎడ్యూకేషన్ హబ్ ఏర్పాటు, హెచ్‌టీ, ఎల్‌టీ వైర్లతొలగింపుకు రూ. 4.69 కోట్లు మంజురు చేసినట్టు తెలిపారు.

సిద్దిపేట పట్టణం సుందరీకరణం

సిద్దిపేటలో కోమటిచెరువు వద్ద రూ.29 కోట్లతో టూరిజం ఏర్పాటు. రూ.5 కోట్లతో మినీ స్టేడియంలో వివిధ విభాగాల నిర్మాణం, మన సిద్దిపేట ఆప్ రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తేవడం, పరిసరాల పరిశుభ్రత పాటించి 9001 ఐఎస్‌వో ధ్రువీకరణ పత్రం పొందిందన్నారు.


స్టాళ్లను తిలకిస్తున్న మంత్రి హరీశ్, కలెక్టర్ వెంకట్రామారెడ్డి

అంబరాన్నంటిన స్వాతంత్ర్య వేడుకలు

- ఆకట్టుకున్న శకటాలు
- స్టాల్స్ సందర్శించి పలువురిని అభినందించిన మంత్రి
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సిద్దిపేట కల్చరల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తన సుదీర్ఘ సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన శకటాలును ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఏ పంటలు వేసుకోవాలో, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ పథకం, ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ ఆధ్వర్యంలో పట్టుపురుగులుపై, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పరేడ్, వజ్ర వాహనం, డాగ్‌స్క్వాడ్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 108 వాహనం, మిషన్ భగీరథ, తదితర పథకాలపై శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో ప్రతిభ కనబరిచిన గజ్వేల్ ప్రాంతానికి చెందిన జీడీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు హరీశ్‌రావు ప్రశంసా పత్రాలను అందజేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన పలు శాఖలకు చెందిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఆంధ్రాబ్యాంక్‌రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన మహిళలు తమకు ఉపాధి కల్పించాలంటూ మంత్రిని కోరడంతో కావాల్సిన మిషన్లను అందిస్తానని ప్రభుత్వం తరుపున 50 శాతం సబ్సిడీతో అందించే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్ హుసెన్, జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి, జేసీ పద్మాకర్, డీఈవో కృష్ణారెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, మునిసిపల్ కమిషనర్ రమణాచారి, ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏసీపీ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు గ్యాదరి రవీందర్, ప్రవీణ్, బర్ల మల్లికార్జున్ ఆర్డీవో ముత్యంరెడి, పలువురు పాల్గొన్నారు.


డాగ్ స్క్వాడ్‌ను ప్రదర్శిస్తున్న పోలీసులు

సైడ్ హైలెట్స్....

- 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకలకు మంత్రి హరీశ్‌హాజరయ్యారు.
- 9.05 నిమిషాలకు మైదానంలో అధికారులు ఏర్పాటు చేసిన వాహనంలో మంత్రి హరీశ్, కలెక్టర్ పి.వెంకట్రామారెడ్డి ప్రయాణిస్తూ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.
- 9.10 నిమిషాలకు హరీశ్‌రావు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.
- 9.15కు మంత్రి హరీశ్ దాదాపు 30 నిమిషాల పాటు ప్రభుత్వ పథకాల అమలు తీరు తెన్నులపై తన సుదీర్ఘ సందేశాన్ని ప్రజలకు అందించారు.
- 9.46 నిమిషాలకు స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు.
- 10.00 గంటలకు విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలుసాంస్కృతిక కార్యక్రమాలను, స్వాతంత్య సమరయోధులు, అధికారులతో కలిసి మంత్రి వీక్షించారు.
- 10.35నిమిషాలకు ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించారు.
- 10.55కు సిద్దిపేట జిల్లాలో పలురంగాల్లో విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు అవార్డు, ప్రశంసా పత్రాలను మంత్రి హరీశ్‌రావు అందజేశారు.
- 11.30 గంటలకు మైదానంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను మంత్రి పరిశీలించి, పలువురిని అభినందించారు. అనంతరం ఇతర కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.

మంత్రి నివాసంలో జాతీయ జెండా ఆవిష్కరణ

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలో మంత్రి హరీశ్‌రావు తన నివాసంలో జెండాను ఆయన ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, గ్యాదరి రవీందర్, నాయకులు, రాధకిషన్‌శర్మ, రాజ నరేందర్, బ్రహ్మం, గుడాల శ్రీకాంత్, మల్లికార్జున్, బూర మల్లేశం, మోహన్‌లాల్, కూర బాల్‌రెడ్డి ఉన్నారు.

సినిమాలు

సిద్దిపేట


బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	జయ జానకి నాయక



రెపరెపలాడిన జాతీయ పతాకం

దుబ్బాక: దుబ్బాక మండలంలో మంగళవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే రామలింగారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ గౌతమి హాజరయ్యారు. ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దారు అరుణ, సీఐ నిరంజన్, ఎస్ఐ సుభాష్‌గౌడ్, ఇన్‌చార్జ్ సివిల్‌జడ్జీ సుచరిత, ఎంఈవో వెంకటయ్య, డా.జ్యోతి, పీఏసీఎస్ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎల్లారెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ శ్యాంసుందర్, ఏవో మల్లేశం, చేనేత సహకార సంఘం అధ్యక్షడు శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం బాబురావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాజ్, శ్రీనివాస్, టీడీపీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు స్వామి, బీజేపీ అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి, గంగాపుత్ర సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బాబుజగ్జీవన్‌రామ్ అధ్యక్షుడు ఆశోక్, కరుణాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజనర్సు, వడ్రంగి సంఘం అధ్యక్షుడు వెంకటరాజం జెండావిష్కరించారు.

చేర్యాలలో

చేర్యాల: మండలంలోని ఆయా కార్యాలయాల్లో తహసీల్దారు విజయ్‌సాగర్, ఎంపీపీ శ్రీధర్, కార్యదర్శి చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాజు, సీఐ చంద్రశేఖర్, సర్పంచ్ అరుణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లింగమూర్తి, వైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు రాములు, కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు బాలనారాయణ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బుచ్చిరాములు, వెంకట్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కొమురవెల్లిలో తహసీల్దారు శ్రీనివాస్, మల్లన్న ఆలయ ఇన్‌చార్జి ఈవో రామకృష్ణారావు, బీజేపీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, గ్రామాల్లో సర్పంచులు జెండాను ఎగురవేశారు.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: ఆయా కార్యాలయాల్లో ఎంపీపీ కవిత, తహసీల్దారు అబ్దుల్ రహమాన్, ఏవో నాగరాజు, ఎంఈవో ప్రభుదాస్, డాక్టర్ అరుణ్ కుమార్, ఎస్ఐలు విజయభాస్కర్, శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాపురెడ్డి, పశువైద్యాధికారి దీప్తి, గాల్‌రెడ్డి, సీఐ హనుమాన్‌నాయక్ జెండాను ఎగురవేశారు.

తొగుటలో

తొగుట: తొగుట మండలంలోని అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని కుల సంఘాలు, యువజన సంఘాలు, ప్రభుత్వ, వివిధ పార్టీల కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.



కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే







వివిధ వేషధారణలో దుబ్బాక విద్యార్థులు, జెండాను ఎగురవేస్తున్న చేర్యాల తహసీల్దారు విజయసాగర్, మిరుదొడ్డిలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన







జెండాను ఎగురవేస్తున్న మల్లన్న ఆలయ ఇన్‌చార్జి ఈవో రామకృష్ణారావు, మిరుదొడ్డి తహసీల్దారు రహమాన్, తొగుటలో జాతీయగీతాన్ని ఆలపిస్తున్న అధికారులు

సెంట్రల్‌లైటింగ్ స్తంభాల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఏర్పాటుచేసిన ఎల్ఈడీ లైట్లు

చేర్యాల: చేర్యాల మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనుల్లో జాప్యంపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'నత్తనడకన సెంట్రల్ లైటింగ్ పనులు' కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. బట్టర్‌ఫ్లై ఆకారంలో ఉన్న ఎల్ఈడీ లైట్లతో పాటు స్తంభాలు చేర్యాలకు చేరుకున్నాయి. డివైడర్ల మధ్యలో ఇటీవల నిర్మించిన దిమ్మెలపై స్తంభాలను బిగిస్తున్నారు. ఇదిలాఉండగా స్థానిక చర్చి సమీపంలోని ఓ స్తంభానికి ఎల్ఈడీ లైట్‌ను సక్రమంగా బిగించక పోవడంతో నేలవాలింది. అటుగా ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లైట్ల ఏర్పాటు సక్రమంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

'జాతి గర్వించదగ్గ నేత బీఆర్ అంబేద్కర్'



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకంచేస్తున్న నాయకులు

తొగుట: భారత జాతి గర్వించదగ్గ నేత డా. బీఆర్ అంబేద్కర్ అని జడ్పీటీసీ రూపాచారి, పల్లెపహాడ్ సర్పంచ్ సంతోష కొనియాడారు. మంగళవారం తొగుట మండలం పల్లెపహాడ్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో వారు మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ఎంతో మందికి లబ్ధిచేకూరిందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైద్యులు భాస్కర్, శివకుమార్, నాయకులు పరిపూర్ణచారి, కీసర మల్లేశంగౌడ్, రాములు, లత, కనకయ్య, వినోద్, రాజు, బాబు, సత్యం, నర్సింలు, స్వామి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్త్యాల జడ్పీఎస్ఎస్‌కు దాతల విరాళాలు



విద్యార్థినికి బహుమతి ప్రధానంచేస్తున్న సర్పంచ్ ఎల్లారెడ్డి, దాతలు

చేర్యాల: క్రమశిక్షణతో కూడిన ఉత్తమ భోధనందిస్తూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న చేర్యాల మండలం ముస్త్యాల జడ్పీఎస్ఎస్‌కు పలువురు దాతలు విరాళాలిచ్చేందుకు ముందుకువస్తున్నారు. పాఠశాల రిటైర్డ్ హెచ్‌ఎం.కృష్ణమూర్తి రూ.11,060 విలువగల టై, బెల్ట్, బ్యాడ్జీలను మంగళవారం అందించారు. సర్పంచ్ ఎల్లారెడ్డి రూ.5వేల విలువగల మైక్ సౌండ్ సిస్టం, కాంగ్రెస్ నాయకుడు కిషన్ రూ.20 వేల విలువగల మైక్, రూ.10వేల విలువ గల దుస్తులను అందించడమే కాకుండా, పదో తరగతిలో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.1800నగదుతో పాటు కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ నెలవారీ వేతనం రూ.3వేలు చొప్పున రూ.36వేలు నగదు అందించారు. రిటైర్డు ఉపాధ్యాయుడు సత్తయ్య పాఠశాల పేరిట రూ.50వేలు నగదు డిపాజిట్ చేసి రూ.2వేలు విలువగల బహుమతులను అందజేశారు. కొమురవెల్లికి చెందిన చంద్రశేఖర్ 10మంది పదో తరగతి విద్యార్థులకు వేయి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. చేర్యాల బీసీయూ రిటైర్డ్ మేనేజర్ బాలమల్లయ్య పాఠశాల పేరిట రూ.10వేల నగదు డిపాజిట్ చేసి ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. వెంకట్‌మావో సోదరులు పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు. మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నలుగురు విద్యార్థులకు, తొడుపునూరి శేఖరయ్య, బొడ్డు శేఖరయ్య బహుమతులను అందేశారు.

బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ విరాళం

చేర్యాల: మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త ఎండి.జియావుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేందర్ కార్యకర్త కుటుంబానికి 25కిలోల బియ్యం విరాళంగా అందించగా, పార్టీ మండలాధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించారు.

దసరాలోగా ఇంటింటికీ గోదావరి నీళ్లు

• ఎమ్మెల్యే రామలింగారెడ్డి



దుబ్బాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: మల్లన్న సాగర్ ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గంలో లక్షా ముప్పై వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని ఎమ్మెల్యే రామలింగారెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాకలో స్వాతంత్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. దుబ్బాకకు నెలాఖరులోగా ఇంటింటికీ గోదావరి నీటిని అందిస్తామని తెలిపారు. అందులో భాగంగానే దుబ్బాకలోని కెనాల్స్‌కి సర్వే చేపట్టామన్నారు. కాల్వలను ఏర్పాటుచేసి చెరువులను నింపుతామన్నారు. దసరాలోగా 'డబుల్' గృహ ప్రవేశం జరుగుతుందన్నారు.

'మొక్కలే మానవాళికి ప్రాణాధారం'

చేర్యాల: మొక్కలే మానవాళికి ప్రాణాధారమని ఎంపీపీ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని వేచరేణి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆయన హరితహారంలో భాగంగా మొక్కలను నాటి మాట్లాడారు. మొక్కల సంరక్షణ మనందరి బాధ్యతా అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, నాయకులు మల్లేశం, లక్ష్మారెడ్డి, కనకయ్య, మాజీ సర్పంచ్ పర్పాటకం దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

చేర్యాల: మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన డాక్టర్ కె.పోల్‌రెడ్డి తన తల్లి సరోజన స్మారకార్థం మంగళవారం గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. చేర్యాల లయన్స్‌క్లబ్, హన్మకొండ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో జడ్పీఎస్ఎస్‌లో నిర్వహించిన శిబిరంలో 60మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు ప్రశంసాపత్రాలనందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండి. ఖుర్షీదా బేగం, ఎంపీటీసీ పరమేశ్వరీ, ఉపసర్పంచు రమేశ్, మాజీ ఎంపీటీసీ నారాయణ, వైద్యులు రాంనర్సయ్య, హెచ్ఎం నరేందర్ పాల్గొన్నారు.



శిబిరంలో రక్తందానం చేస్తున్న యువకుడు

జిల్లాలో త్రివర్ణ సంబురం

సిద్దిపేట మున్సిపాలిటీ: స్వాతంత్ర్య సమరయోధుల లక్ష్యాలను ప్రజలంతా కలిసికట్టుగా ఉండి సాధించాలని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసిద్ధ లాల్ కమాన్ వద్ద, పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో

సిద్దిపేట క్రైం: జిల్లా కోర్టు వద్ద జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ప్రతిమ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోర్టు కాంప్లెక్స్‌లోని టైపిస్ట్ హమీద్‌ను ఆమె ఘనంగా సన్మానించారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్‌లో ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడి, జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్డీవో రామేశ్వర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

పలు పార్టీల ఆధ్వర్యంలో

సిద్దిపేట అర్బన్, సిద్దిపేట కల్చరల్, సిద్దిపేట రూరల్: టీడీపీ జిల్లా కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి, కాంచీట్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ప్రభాకర్ వర్మ, ఎడ్ల గురువారెడ్డి భవన్ ఎదుట సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు శ్రీను, రమేష్, ఉమేష్, భరత్, జయశ్రీ, సీపీఐ నాయకులు కుమార్, శ్రీను, శంకర్, వెంకట్రామరెడ్డి, ఎఐటీయూసీ నాయకులు శోభన్, లింగం, రాజయ్య, కాంగ్రెస్ నాయకులు వహీద్‌ఖాన్, యాదగిరి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కలీమొద్దీన్, డీసీసీ కార్యదర్శి అత్తూఇమాం, గోపి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో

ప్రెస్ క్లబ్ వద్ద క్లబ్ అధ్యక్షుడు రంగాచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో

స్ఫూర్తి లయన్స్ క్లబ్ నిర్వహించిన వేడుకల్లో రజనీకాంత్, ఎం.సత్యనారాయణ, కైలాసపతి, అశోక్, రాములు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీఖర్, వెంకటేశం, టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ వద్ద డైరెక్టర్ కె.రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బహదూర్ ఖాన్‌హోటల్ వద్ద గౌస్‌బాబా, బహదూర్‌ఖాన్, మాశూఖ్, హుసేన్, వహీద్, రైతు బజార్‌లో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్‌శర్మ, రైతుబజార్ ఈవో ప్రభాకర్, శాలివావాహన (కుమ్మరి) సంఘం వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించారు.

నంగునూరులో

నంగునూరు: స్వాతంత్ర్య వేడుకలను నంగునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దారు విజయభాస్కర్‌జీ, డాక్టర్.బాబు, ఎంఈవో దేశీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పురేందర్, సర్పంచ్ యాదగిరి, పాలమాకుల పీఏసీఎస్ చైర్మన్ సోమిరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, యువజన, కుల సంఘాలు, పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు. నంగునూరు హైస్కూల్‌లో ఎంపీడీవో నాగేశ్వరరావు, నాగభూషణం, భిక్షపతి, ఎంపీటీసీ జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో

చిన్నకోడూరు: మండలంలోని ఆయాకార్యాలయాల వద్ద ఎంపీపీ మణిక్యరెడ్డి, ఉప తహసీల్దారు రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ పాపయ్య, ఏఎంసీ చైర్మన్ వెంకటరెడ్డి, ఎస్సీ అశోక్, సర్పంచ్ ఉమేశ్ చంద్, అంబేద్కర్ సంఘం నాయకుడు బాల్‌రాజు, వైఎస్ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు అబ్బిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు





జెండాను ఎగురవేస్తున్న ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీవో రామేశ్వర్‌రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి





నంగునూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, చిన్నకోడూరులో సొసైటీ చైర్మన్ పాపయ్య, సిద్దిపేటలో అంగన్‌వాడీ టీచర్

మంచవానికుంట అభివృద్ధికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట 28వ వార్డులోని మచ్చవాని కుంట వద్ద 26.20 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కుంట చుట్టు మెట్ల నిర్మాణం, ఇతర సుందరీకరణ పనులను పూర్తి చేసి అద్భుతమైన చెరువు కట్టగా తీర్చిదిద్దుతామన్నారు. పట్టణంలోని 4 వైపుల గల కోమటి చెరువు, ఎర్ర చెరువు, చింతల్ చెరువు, నర్సాపూర్ చెరువుల మాదిరిగానే ప్రశాంత్‌నగర్‌లోని మచ్చవాని కుంటను కూడా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కట్ట పైభాగంలో 8మీ. వెడల్పు చేసి, తెట్టె, బతుకమ్మ ఘాట్లను నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ లక్ష్మిరాజు, టీఆర్ఎస్ నాయకులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ తెల్జీర్ శ్రీనివాస్ యాదవ్ ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంతో మంది ప్రాణత్యాగంతోనే స్వాతంత్ర్యం

● ఇన్‌చార్జి ఆర్డీవో రామేశ్వర్‌రెడ్డి



రామేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం సీహెచ్ విద్యాసాగర్

సిద్దిపేట కల్చరల్: ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితం వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని సిద్దిపేట ఇన్‌చార్జి ఆర్డీవో రామేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్‌లు ధరించాలని సూచించారు. ఈ విషయాన్ని =విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి దేశ సేవ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఇన్‌చార్జి ఆర్డీవో రామేశ్వర్‌రెడ్డిని కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ విద్యాసాగర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలు

సిద్దిపేట టౌన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇస్లామియా బీఈడీ కళాశాలలో చైర్మన్ సిరాజుద్దీన్ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షబ్బీర్, అధ్యాపకులు యూనిస్, చారి, తిరుపతిరెడ్డి, రాములు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు. బేబిమూన్ స్కూల్ విద్యార్థులు భారతమాత వేశాధారణలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిభా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్ జెండాను ఆవిష్కరించారు. ఆయా విద్యాసంస్థల్లో చైర్మన్లు, పాఠశాల హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థిని ప్రతిభకు ప్రోత్సాహం

సిద్దిపేట మున్సిపాలిటీ: స్థానిక వికాస్ స్కూల్‌లో పదో తరగతి పూర్తిచేసి మెడిసిన్‌లో స్టేట్ 1426 ర్యాంకు, నీట్‌లో 34,440వ ర్యాంకు సాధించిన విద్యార్థిని సౌమ్యశ్రీకి యజమాన్యం 21,000 రూపాయల ఆర్థిక సహాయంచేసింది.



ఆర్థిక సాయం అందజేస్తున్న యాజమాన్యం

చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలి

● ప్రముఖ సినీ నటుడు శ్రీనివాస్

సిద్దిపేట రూరల్: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రముఖ సినీ నటుడు శ్రీనివాస్ సూచించారు. మంగళవారం సిద్దిపేట మండలం పొన్నాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. సత్ప్రవర్తన కలిగిన వారితోనే విద్యార్థులు స్నేహంచేయాలని, కారణాలు వెతికే వారితో ఉండకూడదని సూచించారు. చదువు సామాన్యులను కూడా ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి, ఉపసర్పంచ్ ప్రసాద్, భూసాని శ్రీనివాస్, తుపాకుల బాలరంగం, పాఠశాల హెచ్‌ఎం ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రముఖ సినీ నటుడు శ్రీనివాస్

రెపరెపలాడిన జాతీయ పతాకం





హుస్నాబాద్‌లో జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, సీఐ శ్రీనివాస్‌జీ, ఎస్ఐలు, బెజ్జంకిలో విద్యార్థుల ర్యాలీ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్: నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. జాతీయ నాయకుల వేషాధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో ఊరూవాడా మారుమోగాయి. హుస్నాబాద్‌లో పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేశాధారణలు, కోలాటాలు, నృత్యా లతో ప్రభాత భేరి నిర్వహించారు. మున్సిఫ్ కోర్టులో జడ్జి వెంకట్‌మల్లిక్ సుబ్రహ్మణ్యశర్మ, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో శంకర్‌కుమార్, నగరపంచాయతీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద చైర్మన్ చంద్రయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్య మంగ, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్‌జీ, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సాయన్న, సింగిల్‌విండో, విజయపాలకేంద్రాల్లో చైర్మన్ శివయ్య, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ విజయలక్ష్మి, నెహ్రూ విగ్రహం వద్ద వైస్ చైర్మన్ సుధాకర్, బాలుర, బాలికల పాఠశాలల్లో హెచ్‌ఎంలు మనీలా, రవీందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ మహేష్, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో అర్జు న్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు వెంకట్, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద వెంకట్రాంరెడ్డి, సీపీఐ కార్యాలయం వద్ద మల్లేష్, తూపుడు బండ్ల సంఘం, కిరాణ గుమాస్తాల సంఘ కార్యాలయాల్లో గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి, బాలికల కళాశాలలో రాంచంద్రారెడ్డి, మైనార్టీ గురుకుల, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో దామోదర్‌రెడ్డి, విజయరాంరెడ్డిలు, భావనరుషి చేనేత కార్మిక సంఘంలో అధ్యక్షుడు సత్యనారాయణ, కిరాణా వర్తక సంఘ కార్యాలయం లో అధ్యక్షుడు బాలకిష్టయ్య, జాతీయ జెండాలను ఎగురవేశారు.. వేడుకల్లో తహసీల్దార్ వాణి, ఎంపీడీవో అశోక్‌రెడ్డి, కమిషనర్ కుమారస్వామి, ఎస్ఐ సంజయ్, కౌన్సిలర్లు రవీందర్, ప్రతిభ, సుప్రజ, లక్ష్మి, వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, స్వర్ణలత, లక్ష్మణ్, రామేశ్వర్‌రెడ్డి, సారయ్య, పద్మ, పీ పద్మ, లక్ష్మి, రవి, డీఆర్‌పీ రవీందర్, డీసీసీ అధికార ప్రతినిధి లింగమూర్తి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, రవి, టీఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, రమేష్‌నాయక్, కనుకలక్ష్మి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

జెండా పండుగ సందర్భంగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రగతి నివేదికను ఆర్డీవో శంకర్‌కుమార్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

హుస్నాబాద్ రూరల్‌లో...

మండలంలో స్వాంత్రత్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఎగురువేశారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బెజ్జంకిలో..

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీపీ దామోదర్, ఎస్ఐ అభిలాష్. ఏపీఎం సుధాకర్, డాక్టర్ వినోద్, పీఏసీఎస్ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి వారివారి కార్యాలయాల వద్ద జెండా పండుగను జరుపుకున్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, నర్సయ్య, పావణి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. గూడెం ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ లక్ష్మారెడ్డి రూ. 10 వేలు, పవనపుత్ర యూత్ సభ్యులు రూ. 6వేలు, ఎస్మైమ్సీ చైర్మన్ కల్లూరి కొంరయ్య రూ. 6వేలు, వైస్ చైర్మన్ రూ. వెయ్యి విరాళం ఇచ్చారు. కల్లెపల్లి పాఠశాలకు ఆదర్శ యూత్ సభ్యులు రూ. 2వేలు, బేగం పేట ప్రభుత్వ పాఠశాలకు కరీంనగర్ వన్‌టౌన్ ఎస్సై సురేందర్ రూ. 300ల పేట్లు అందజేశారు.

అక్కన్నపేటలో...

మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. వేడుకల్లో తహసీల్దార్ రామచందర్, ఎస్ఐ పాపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్‌లో...

మండల ప్రజలు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. వైస్ ఎంపీపీ లక్ష్మీనర్సింహారెడ్డి, తహసీల్దారు ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ వీరేందర్, ఏవో రామకృష్ణ, వైద్యాధికారి తౌసిక్ అహ్మద్, సహకార సొసైటీ బ్యాంక్ వద్ద చైర్మన్ రమేష్‌రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అరుణకుమారి సంక్షేమ హాస్టళ్లల్లో వార్డెన్లు దేవేందర్, కుమారస్వామి, పశువైద్యకేంద్రంలో అధికారి శ్వేత, విద్యుత్ కార్యాలయంలో ఏఈ అశోక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి జెండా పండుగలో పాల్గొన్నారు. లద్నూరులో విజయపాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో 150 మందికిరేయిన్‌కోట్లు అందజేశారు. అమెరికాలో సోయల్ ఫౌండేషన్ చైర్మన్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు రూ. 3లక్షల విలువ చేసే బెంచీలు, టేబుళ్లు అందజేశారు.

కోహెడలో...

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు జగన్ రెడ్డి, చందాతిరుపతి, ఉప్పులస్వామి, శ్రీనివాస్, నరేందర్, రవీందర్, సత్యనారాయణరెడ్డి, శ్రీహరి, అయిలయ్య, విజయ రఘునందన్, రాజేందర్ పాల్గొన్నారు.

సీసీపల్లిలో...

కోహెడ: మండలంలోని చెంచల్‌చెర్వుపల్లిలో త్రిరంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏఎస్‌పీ రెడిమెంటల్ బ్యాచ్‌కు చెందిన సైనికుడు శ్రీకాంత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో ఉన్న నాకు గ్రామంలో జెండా ఎగురవేసే అవకాశం రావడం గర్వంగా ఉందన్నారు. వేడుకల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




అక్కన్నపేట తహసీల్దార్, మద్దూర్ ఎంపీడీవో కార్యాలయాల్లో జెండాలు ఎగురవేస్తున్న అధికారులు



చెంచల్ చెర్వుపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న సైనికుడు శ్రీకాంత్

శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న యువకులు

కోహెడ: మండలంలోని కూరెల్ల గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి 29వ జయంతిని మంగళవారం నిర్వహించారు. శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కూరెల్లలో శ్రీకాంత్ విగ్రహానికి భూమి ఇస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు సుభాష్, రాజు, ఎంపీటీసీ బాల్‌రాజ్, వార్డు సభ్యులు తిరుపతి, సీ తిరుపతి, కిష్టయ్య, హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, నారాయణ శ్రీరాం, అక్షర, సాయికిరణ్ పాల్గొన్నారు.

పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థల సహకారం

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పోతారం(ఎస్), జిల్లెలగడ్డ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాయి. జిల్లెలగడ్డ ప్రాథమిక పాఠశాలలో చదువుకొని అమెరికాలో స్థిరపడిన నాంపెల్లి రమేష్ కంప్యూటర్, విద్యార్థులకు టై, బెల్టులు, ఐడీ కార్డులను బహూకరించారు. పోతారం(ఎస్) ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గడ్డం రాజయ్య బెంచీలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావుడ్య తిరుపతి నాయక్, ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు లావుడ్య వీరన్ననాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం కిషన్ ఉపాధ్యాయులు చంద్రసేన, లక్ష్మిణ్, అనిత, వీణాజ్యోతి, సేనాపతి నాయక్ పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం

మద్దూరు: మండలంలోని సలాఖ్‌పూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బహిరంగ మలమూత్ర విసర్జన చేయమని సర్పంచ్ రజిత ఆధ్వర్యంలో మంగళవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతలు పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన విముక్తి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే రూ. 500జరిమానా విధించడంతో పాటు ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తామని తెలిపారు.

పదో తరగతిలో సత్ఫలితాలు సాధించాలి

అక్కన్నపేట: పదో తరగతి విద్యార్థులు సత్ఫలితాలు సాధించాలని తహసీల్దార్ తుల రామచందర్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 2016-17సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి తన కుమారుడు ప్రణీత్‌కుమార్‌రెడ్డి, తల్లి సత్తమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జాగిరి వసంత, ఎంపీటీసీ బండి సమ్మయ్య, హెచ్‌ఎం గంగాధర్, ఉప సర్పంచ్ సారయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు జీల వాసు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
9
గజ్వేల్
సిద్దిపేట ● బుధవారం 16 ఆగస్టు 2017
గజ్వేల్ । జగదేవ్‌పూర్ । ములుగు । వర్గల్ । కొండపాక । మర్కుక్ । రాయపోల్

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్ — ఫిదా
యాదగిరి — నేనే రాజు నేనే మంత్రి

తూప్రాన్

వెంకటేశ్వర — జయ జానకి నాయక

పారిశుద్ధ్యంతోనే రోగాలు దూరం



మహిళలకు చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

ములుగు: ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం అలవర్చుకోవాలని, అప్పుడే రోగాలు దరి చేరవని ఎంపీడీవో దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సంపల్లిలో మహిళలకు సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో చెత్త బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, వార్డు సభ్యులు, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

గజ్వేల్ అర్బన్: మండలంలోని జాలిగామ ప్రభుత్వ పాఠశాలకు ఏవీఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ హైదరాబాద్ డైరెక్టర్లు వెంకట రామయ్య, వేణుగోపాల్ కంప్యూటర్‌ను అందజేశారు. శ్రీ ప్రమీలా రాఘ వేందర్‌రావు ఫౌండేషన్ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10మంది విద్యార్థులకు రూ. 5వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఆయా ఫౌండేషన్ల ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది శ్రీపతిరావు, మధుసూదన్, రాములు, పెంటయ్య, దయానంద్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుస్తె, మట్టెల పంపిణీ

కొండపాక: మండలంలోని దుద్దెడకు చెందిన బాలవ్వ, మల్లేశం కూతురు రూప వివాహ నిమిత్తం మంగళవారం పద్మశాలి సంఘం నాయకులు పుస్తె మట్టెలు బహూకరించారు. సంఘం అధ్యక్షుడు వీ శ్రీనివాస్, ప్రతినిధులు తిరుపతి, బొజ్జ శ్రీధర్, శ్రీనివాస్, రాంచంద్రం, వెంకటేశం, శ్రీనివాస్, భిక్షపతి, జగదీశ్వర్, బాల శ్రీనివాస్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

బొబ్బాయిపల్లిలో బేటీ పడావో- బేటీ బచావో

కొండపాక: మండలంలోని బొబ్బాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా చిన్నారులతో స్థానిక ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మనోహర, ఉపసర్పంచ్ మల్లేశం, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సన్మాన సభను విజయవంతం చేయండి

గజ్వేల్ అర్బన్: ఈ నెల 18న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఎంబీసీ చైర్మన్ తాడిపల్లి శ్రీనివాస్ సన్మానసభను విజయవంతం చేయాలని జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు సంతోష్ పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం కుమ్మరి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50సంవత్సరాలు దాటిన కమ్మర్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. నాయకులు స్వామి, ఆనంద్, యాదగిరి, రమేశ్, కరుణాకర్, సిద్దులు, పోచయ్య, రాములు, చంద్రం, కనకయ్య, నర్సింలు, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కొండపాక: మండలంలోని కుకునూర్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేములవాడ మధన్‌మోహన్ మంగళవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి పాఠశాల హెచ్‌ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరికిబండ స్కూల్‌కు కంప్యూటర్ వితరణ

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ మండలం పరికిబండ హైస్కూల్‌కు చార్టర్డ్ అకౌంటెంట్ కంప్యూటర్, ప్రింటర్‌ను మంగళవారం బహూకరించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పరికిబండ హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందజేయాలని భావించారు. విద్యార్థులకు కంప్యూటర్ అందజేసేందుకు చార్టర్డ్ అకౌంటెంట్ కాపర్తి శివకుమార్, రిటైర్డు ఉపాధ్యాయులు కాపర్తి శంకరయ్య, కృష్ణమూర్తి ముందుకొచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరెడ్డి, సర్పంచు పూల అర్జున్‌కు కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యశోద శ్రీనివాస్, ఉపసర్పంచు కర్రె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ



గజ్వేల్‌లో జాతీయజెండాను ఎగురవేస్తున్న భాస్కర్, జగదేవ్‌పూర్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ రేణుక, నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో...

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గజ్వేల్ అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం నియోజకవర్గ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గజ్వేల్ నగర పంచాయతీలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి సంతోష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గడ ప్రత్యేకాధికారి హన్మంతరావు, ఆర్డీవో విజయేందర్‌రెడ్డి వారివారి కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీలా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిన్నమల్లయ్య, ఎంఈవో సునీత, ఏవో ప్రవీణ్‌కుమార్ వారివారి కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేశారు. మార్కెట్ యార్డు కార్యాలయంలో కార్యదర్శి వెంకటేశ్‌రాహుల్, తహసీల్దార్ భిక్షపతి, కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వేణు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ప్రజ్ఞాపూర్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భాగ్యారెడ్డి, ఏఐటీయూసీ కార్యాలయంలో నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు శ్రీనివాస్ జాతీయజెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయం వద్ద నాయకులు, పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల్లో నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ అరుణ, టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆర్‌కే, మెట్టయ్య, బోస్, నర్సింలు, రాజ్‌కుమార్, మల్లమ్మ ఇస్తారీ, జకీ, రామదాసు, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్, బాల్‌చంద్రం, షరీఫొద్దీన్, అమీనా ఖాసీం, రమేశ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, ఎంపీడీవోలు జయదేవ్‌ఆర్య, దామోదరరెడ్డి, యాదగిరిరెడ్డి, ఎస్‌ఐలు కమలాకర్, ప్రసాద్, నగరపంచాయతీ కమిషనర్ శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్గల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వర్గల్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కళావతి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యురాలు మాధవి వారివారి కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ తరపున నరేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ తరపున మహ్మద్ ఫారూఖ్, ఆర్యవైశ్య వాసవీ క్లబ్ నుంచిగౌరిశంకర్, విశ్వకర్మ సంఘం వద్ద రామచంద్రం, పీఆర్ ఆఫీస్ ఎదుట డీఈ ప్రభాకర్, సంక్షేమ వసతి గృహాల వద్ద వార్డెన్లు కనక య్య, ముర ధర్, జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ జెండాలను ఎగరవేసి వందనం చేశారు. వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, నాయకులు విద్యాకుమార్, గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాసాచారి, వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యాధరి, నాచగిరి క్షేత్రాల్లో...

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన వర్గల్ విద్యాధరి, నాచారం లక్ష్మీనృసింహస్వామి క్షేత్రాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. విద్యాధరి క్షేత్రం వద్ద ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖరశర్మ, నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం వద్ద పాలక మండలి చైర్మన్ యాదగిరి జాతీయ పతాకాలను ఎగురవేశారు. వేడుకల్లో ఆలయ కార్య నిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు రాజు, రాములుగౌడ్, జహంగీర్, చంద్రరెడ్డి, పద్మవతి, సిబ్బంది రంగాచారి, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నెంటూర్‌లో....

మండలంలోని నెంటూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

జగదేవ్‌పూర్ మండలంలో...

జగదేవ్‌పూర్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రేణుక, తహసీల్దార్ నాగమణి, ఎస్‌ఐ వీరన్న, సర్పంచ్ కరుణాకర్ వారివారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. పీఏసీఎస్ వద్ద చైర్మన్ నరేందర్‌రెడ్డి, జూనియర్ కాలేజ్ వద్ద ప్రిన్సిపాల్ శైలేందర్‌రెడ్డి, గురుకుల పాఠశాలల వద్ద ప్రిన్సిపాళ్లు నాగరాజు, లింగస్వామి, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ శివప్రసాద్, కస్తూర్బా వద్ద ప్రిన్సిపాల్ శారద, బాలికల పాఠశాల వద్ద హెచ్‌ఎం విజయ రేణుక, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో ఉదయభాస్కర్, ఐకేపీ వద్ద ఏపీఎం ఆనంద్, ఆయా పార్టీల కార్యాలయాల వద్ద యాదవరెడ్డి, భానుప్రకాశ్‌రావు, భూమయ్యయాదవ్ జెండా పండుగను జరుపుకున్నారు. పీస్ కార్యాలయం వద్ద డైరెక్టర్ నిమ్మయ్య, శ్రీచైతన్య ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఎస్వీఎన్ పాఠశాల వద్ద కరస్పాండెంట్ నర్సింలు జాతీయ జెండాను ఎగురవేశారు.

మర్కుక్‌లో...

మర్కుక్: మండలంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద పతాకావిష్కరణ జరిగింది. తహసీల్దార్ మల్లేశం, ఎస్‌ఐ మహబూబ్ వారివారి కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేశారు.

ములుగులో...

ములుగు: మండలంలోని జెండా పండుగ ఘనంగా జరిగింది. ఎస్‌ఐ శ్రీశైలంయాదవ్, సర్పంచ్ కైలాసం, తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ రామేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వెంకట్రాంరెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏడీఏ అశోక్‌కుమార్ జెండా పండుగను నిర్వహించారు. అంబేద్కర్ సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం అధ్యక్షుడు రమేశ్, కోఆపరేటీవ్ బ్యాంకు వద్ద పీఏసీఎస్ చైర్మన్ పోచిరెడ్డి, కాంగ్రెస్, టీడీపీ కార్యాలయాల వద్ద ఆ పార్టీల నాయాకులు కృష్టారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా సంఘం భవనం వద్ద ఏపీఎం యాదగిరి, వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ జహంగీర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల్లో జడ్పీటీసీ సత్తయ్య, టీఆర్‌ఎస్ మండల యూత్ అధ్య క్షుడు అంజిరెడ్డి, ఉమ్మడి జిల్లా నెట్‌బాల్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణ, ఎంపీడీవో దిలీప్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపాకలో...

కొండపాక: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, పార్టీ కార్యాలయాల వద్ద నాయకులు జెండాలను ఎగుర వేశారు. జప్తినాచారంలో సర్పంచ్ కనకరెడ్డి, దుద్దెడలో సర్పంచ్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపీపీ పద్మ అధికారులు, నాయకులు రాధాకిషన్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.



ములుగు తహసీల్దార్ కార్యాలయంలో జెండా పండుగ



నెంటూర్ విశ్వశాంతి విద్యాలయంలో..



వర్గల్‌లో జెండాకు వందనం చేస్తున్న అధికారులు

కనుల విందుగా

జెండా పండుగ

స్వతంత్ర భారతానికి 71 సంవత్సరాలు నిండిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రజాస్వామ్య పాలనకు కారణమైన స్వతంత్ర్య సమరయోధులను సత్కరించారు. అనంతరం ప్రదర్శించిన శకటాలను మంత్రి కలెక్టర్‌తో కలిసి వీక్షించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.


జెండాకు వందనం చేస్తున్న హరీశ్‌రావు




సాంస్కృతిక ప్రదర్శనలిచ్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న మంత్రి



స్టాల్‌లో మహిళతో ముచ్చటిస్తున్న మంత్రి


ప్రదర్శననిస్తున్న విద్యార్థులు


శకటాలను తిలకిస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు




అవ్వను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న మంత్రి హరీశ్‌రావు


బాంబు స్క్వాడ్ ప్రదర్శన


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న హరీశ్‌రావు


స్వాతంత్ర్య సమరయోధులతో మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి

వేడుకల్లో శకటాల ప్రదర్శన









విద్యార్థుల ప్రదర్శనలు











KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. GAME: EmAg :: PLAY : -------
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. RENT: UOFS :: SOFT : --------
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. KIND : JLHJMOCE :: BEST : ------
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. FOUND: ENTMC :: GIVEN : -----
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. SMILE : DKHLR :: EXIST : -------
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. MAP : 30 :: AIM : --------
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. EXAM: VCZN :: NOTE :-------
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. CALM : 158 :: LONG: --------
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. PARTNER: OBPUKFN :: CREATOR : --------
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. MISTAKE : IAEMSTK :: TEACHER: --------
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. COUSIN: NSOCUI :: REASON:--------
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. KING : TMRP :: NIKE : ------
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. EAR : 90 :: BIG : --------
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. SMILE : TOLPJ :: LAUGH : --------
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. ICE: HAB::BIG : -------
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. TABLE : UDGSN :: CHAIR: ----------
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంక ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. 5: 125 :: 7: --------
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. 11: 132 :: 14 : --------
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. 20:44:: 35: ----------
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. 5:120:: 8: --------
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. 3:27 :: 5: --------
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. I + K : 60 :: L + T : ----------
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60 I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96 L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. 3: 81 :: 4 : ----------
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


కొమ్ము సుందర్‌రాజు


16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?


రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

Asian SPP Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

Asian Cinemas Attapur - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

Asian Radhika Moviplex Kapra - కాప్రా 10.40,1.25,4.30,10.30

Asian Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR Central Mall 10.10,1.20,4.20,7.50,11.00

PVR Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

Miraj Cinemas 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30

Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15

Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC **ప్రతిమ** - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX LIVE THE MOVIE GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX LIVE THE MOVIE M.P. Mall KACHIGUDA - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas you matter! AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas you matter! SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
- PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
- PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
- PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
- INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
- INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
- BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
- Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
- Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
- Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
- ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
- ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
- ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40
- ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
- Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
- MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
- T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
- BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
- ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
- GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
- SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
- SD CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

- **పద్మావతి** కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
- **శివపార్వతి** - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
- **శ్రీరాములు** - మూసాపేట 11.30,2.30,6.30,9.30
- **లక్ష్మీకళ** - మూసాపేట 11.30,6.20,9.30
- **సినీటౌన్** - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
- **శివ** ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
- **షా** ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
- **రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- **మంజు** - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- **SVR శివశక్తి** - కాప్రా 11.00,2.00,6.00,9.00
- **భుజంగ** - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- **ఇంద్ర** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **లక్ష్మీకళ** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- **సెన్సేషన్** సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- **శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- **శ్రీకృష్ణ** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- **సెలెక్ట్** - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
- **విష్ణు** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

- **గెలాక్సీ** - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
- **విజేత** - బోరబండ 11.00,2.00,6.00,9.00
- **BR హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
- **రామకృష్ణ** - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
- **SV సినీస్క్వేర్** - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- **సాయిరాజా** - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
- **మెట్రో** - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
- **శ్రీప్రేమ** - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
- **కృష్ణ** సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
- **స్వప్న** ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
- **జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
- **జ్యోతి** - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
- **కృష్ణ** సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
- **మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
- **వెంకటేశ్వర** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి **సాయిపూజ** - సూరారం

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ **లక్ష్మి** 70 ఎ/సి - శంషాబాద్

భూ రికార్డుల్లో సమూల మార్పులు

- సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం
- దౌలాపూర్‌లో భూ రీసర్వే చరిత్రాత్మకం
- భూములకు కొత్త సర్వే నంబర్లు
- జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి



దౌలాపూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్: భూ రికార్డుల్లో సమూల మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 1934-36కాలంలో భూములకు సంబంధించి సర్వే జరిగిందని, నాటి నుంచి నేటి వరకు సర్వే చేయకపోవడంతో రెవెన్యూ రికార్డులు, భూ హక్కు పత్రాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయన్నారు. రికార్డులు ఒక విధంగా ఉండగా భూ కబ్జాలో మరొకరు ఉంటారని, ఇలా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వీటి పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ భూముల రీ సర్వేకు ఆదేశించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో మూడు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని, దౌలాపూర్‌లో భూ రీ సర్వే పూర్తయితే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. రీ సర్వేతో గ్రామంలోని సర్వే నంబర్లన్నీ మారిపోతాయని, పాత నంబర్లతో అనుబంధ సూచిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పక్క పక్క గ్రామాల మధ్య శివారు వివాదం కూడా ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు ఇంటికి భూమి పత్రాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, పాస్‌పోర్ట్ ఎలాగైతే ఇంటికే వస్తుందో భూ పత్రాలు కూడా అలాగే వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి, స్పాషల్ టెక్నాలజీస్ ఎండీ అంబటి రాము, సర్పంచ్ రమ్యయేసు, డిప్యూటీ తహసీల్దార్ యతీశ్, గ్రామ నాయకులు వంటేరు శ్రీనివాస్‌రెడిఉన్నారు.

గ్రంథాలయానికి రూ. 25వేలు మంజూరు

దౌలాపూర్ గ్రామానికి వచ్చిన కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని గ్రామ యువకులు గ్రంథాలయం మంజూరు చేయాలని కోరగా గ్రంథాలయ నిర్వాహణ కోసం రూ. 25వేలు మంజూరు చేశారు.

రైతు మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి హరీశ్‌రావు



రైతు మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్

గజ్వేల్‌అర్బన్: రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ రోడ్‌లో ఇటీవల ప్రారంభించిన రైతు మార్కెట్‌ను మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిద్దిపేట నుంచి హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో రైతు మార్కెట్ వద్ద ఆగి మహిళా రైతులను సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఎండా, వానా తెలియడం లేదు సార్ అని మంత్రి హరీశ్‌రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు కూరగాయలు కొనడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి హైద్రాబాద్ బయలుదేరి వెళ్లారు.



విశిష్ట సేవలకు ప్రశంస

71వ స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డులు ప్రదానం చేసిన మంత్రి హరీశ్‌రావు

సిద్ది పేట రూరల్ : సిద్దిపేట జిల్లాలోని వివిధ విభాగాలలో విశిష్ట సేవలందించిన అధికారులకు, సిబ్బందికి మంగళవారం సిద్ది పేటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లలో మంత్రి హరీశ్‌రావు ప్రశంసాపత్రాలు అందించారు. వివిధ శాఖలకు చెందిన 105 మందిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ఈ పత్రాలను మంత్రి అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, జిల్లా కలె క్టర్ వెంకట్రామారెడ్డి, జేసీ పద్మాకర్ తదిత రులు ఉన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడ్డాక మొట్టమొదటిసారి సిద్దిపేటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నుంచి ప్రశంసా పత్రాలు అందుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



మా తుజే సలాం..

- జాతీయ జెండాను ఆవిష్కరించిన వీర జవాన్ తల్లిదండ్రులు
- ప్రతి ఆగస్టు 15, జనవరి 26న పతాకాన్ని ఎగురవేస్తున్న దంపతులు
- 2014లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నర్సింహనాయక్



వీరమరణం పొందిన జవాన్ నరసింహనాయక్ విగ్రహం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న తల్లిదండ్రులు లింగయ్య, సత్తమ్మ



నరసింహనాయక్ తల్లిదండ్రులు లింగయ్య, సత్తమ్మ

అక్కన్నపేట: ఒకానొక కుమారుడ్ని ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కోల్పోవడం బాధాకరమైనా.. దేశం కోసం ప్రాణాలర్పించినందుకు గర్వ పడుతున్నా మని వీరమరణం పొందిన జవాన్ నరసిం హనాయక్ తల్లిదండ్రులు లింగయ్య, సత్తమ్మ అన్నారు. మంగళవారం అక్కన్న పేట మండలం కట్కూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని రాజు తండాలో స్వాతం త్ర్యదినోత్సవం సందర్భంగా వారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నర్సింహనా యక్ తల్లదండ్రులు మాట్లాడుతూ.. దేశంపై ఉన్న మమకారంతో మేము వద్దన్న జవా న్‌గా ఎంపికై విధులు నిర్వహిస్తుండగా 2014లో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో మావోయి స్టులతో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో నర్సింహనాయక్ ప్రాణాలు కోల్పోయాడ ని తెలిపారు. దేశంపై మమకారంతో త మ కుమారుడు ప్రాణాలు కోల్పోవడం గర్వంగా ఉన్నా, కుమారుడ్ని కోల్పోయి నందుకు తీవ్ర మనోవేదనకు గురయ్యా మని వారు కన్నీటి పర్యంత మయ్యారు. ప్రతి ఆగస్టు 15, జనవరి 26 రోజున జాతీయ జెండాను ఎగుర వేస్తున్నామని తెలిపారు. అలాగే త మ ఇద్దరుకుమార్తెలు ప్రతి సంవత్సరం విగ్రహానికి రాఖీ పౌర్ణమి రోజున రాఖీలు కడుతున్నారని తెలి పారు. ప్రతి సంవ త్సరం నరసింహనాయక్ విగ్రహం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి కుమారుడ్ని కోల్పోయినా ఆయన ఆశ యాన్ని దేశభక్తి ద్వారా చాటడంపై మండలంలో పలువురు అభినంది స్తున్నారు.

ఎంతెత్తయినా ఎక్కుతా!

నాగల్‌గిద్దలో బంగ్లాపై ఎగబాకుతున్న మర్రి చెట్టు



బంగ్లా ఎక్కిన మర్రి చెట్టు అంటే ఆశ్చర్య పోతున్నారు కదూ.. అవునండి నిజమే. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని పశువైద్యశాల బంగ్లాపై మర్రి వృక్షం పెరుగుతూనే ఉంది. ఈ చెట్టు రోజురోజుకు అంతకంతకూ గోడలకు ఎగబాకుతుండడంతో దీని వేర్లు కిందకు దిగి, గోడలన్నీ బీటలు వారి భవనం ప్రమాదకరంగా మారింది. వానలు కురిస్తే నీరు చేరి కార్యాలయం తడిసి ముద్దవుతుంది.

- మనూరు/నాగల్‌గిద్ద